
4లో

## బేటీ బచావో బేటీ పడావోతో బాలికలకు బంగారు భవిష్యత్



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 06-1-2026 | పేజీలు : 10



2లో



### మండలంలో జరిగే ప్రజావాణి

# మరింత బలోపేతం

ప్రజలకు చేరువగా మండలంలో ప్రజావాణి కార్యక్రమం

మండలంలోని ప్రజావాణి బలోపేతం కోసం నోడల్ అధికారి నియమిస్తాం

రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని గ్రామస్తుల విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా జిల్లా కలెక్టర్ :రాహుల్ రాజ్

## ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి

# చొరవ చూపాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### ప్రజావాణి కి 42 ఆర్జీలు

ప్రజావాణి లో వచ్చిన సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకుసూచించారు .

కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్లుమాధురి,పాండు ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి వినతులను స్వీకరించారు.



# చైనా మాంజాతో జర భద్రం..

- పతంగి ఎగరేస్తుండగా 33 .వీ లైన్ పై పడిన పతంగి
- పతంగి దారం లాగిన బాలుడికి ఒక్కసారిగా షాక్
- ఒల్లంతా కాలిన గాయాలతో అపస్మారక స్థితిలోకి
- మెరుగైన వైద్యం కోసం ఉస్మానియాకి తరలింపు
- పాటుఅందోలు మండలం డాకూర్ లో ఘటన

2లో

మీ పిల్లలు పతంగులతో బయట ఆడుతున్నారా అయితే తల్లిదండ్రులుగా మీరు అప్రమత్తంగా ఉండాలి. చైనా మాంజా ను వాడడం నుండి పిల్లలను దూరంగా ఉండాలి. మార్కెట్లో విరివిగా అందుబాటులో ఉన్న చైనా మాంజాను ఉపయోగించి పిల్లలు పతంగులను ఎగరేయడం ద్వారా తరచూ ప్రమాదాల సంభవిస్తున్నాయి. అందోలు మండలం డాకూర్ డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద సోమవారం ఓ బాలుడు పతంగి ఎగరేస్తూ ఉండగా అది కాస్తా 33 .వీ లైన్ పైన చిక్కుకుపోయింది. వైర్ల పైన చిక్కుకుపోయిన పతంగిని లాగే క్రమంలో ఒక్కసారిగా షాక్ తగిలి బాలుడికి ఒళ్లంతా కాలిపోయి తీవ్ర గాయాలయ్యాయి.



## పురపాలక ఎన్నికల సమావేశం

### ఎన్నికల నియమావళిపై సూచనలు

### శాంతియుత ఎన్నికలకు పిలుపు

జహీరాబాద్, జనవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ )పట్టణ పురపాలక ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్_.సత్య ప్రవీణ్, తాసిల్దార్ దశరథ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దశరథ్ మాట్లాడుతూ.. పురపాలక ఎన్నికలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా నిర్వహించ బడతాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అన్ని రాజకీయ పార్టీలు కచ్చితంగా పాటించాలని, శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అధికారులకు సహక రించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు. అలాగే ఎన్నికల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏం.నవీన్‌కు బాధ్యతలు



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 06: మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా శివ్వంపేట మండలం పెద్ద గొట్టిముక్కుల గ్రామ సర్పంచ్ ఏం. నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మెదక్ జిల్లాలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు చక్కటి వెంకటేష్ యాదవ్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా ఆవుల గోపాల్‌ను,జిల్లా ఉపాధ్యక్షులుగా పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్ ఏం.నవీన్‌తో పాటు మరికొందరిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

ఈ సమావేశానికి మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఏం.నవీన్‌ను ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# మండలంలో జరిగే ప్రజావాణి మరింత బలోపేతం చేస్తాం కలెక్టర్

ప్రజా జ్యోతి రేగోడు (05 జనవరి 2026) ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం లో భాగంగా మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం రేగోడు మండలంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రత్యేక అధికారిని నియమిస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేగోడు ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 47 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగాభూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కోర్టు పరిధిలో, పోలీసు



పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు. జిల్లాలోని ప్రతి మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉన్న కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, ఆయా దరఖాస్తులు ఏ అధికారి స్థాయిలో ఉన్నాయో తెలిపే సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తిరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దాని బలోపేతం కోసం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజల సమర్పించే ఫిర్యాదుల్లో రెండు రకాల ఫిర్యాదులు ఉంటాయని అందులో సమస్యల కోసం ఫిర్యాదులు, సంక్షమ పథకాల కోసం దరఖాస్తులు వీటిని వేరువేరుగా పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రేగోడు ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని వారం పది రోజుల్లో పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు. రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని గ్రామస్తుల విన్నపాన్ని అబక్రీశ్రీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్తారెడ్డి, ఎంపీడీవో సీతారామమ్మ, మండల స్థాయి అధికారులు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి

**సంగారెడ్డి, జనవరి 5 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఉద్యోగ కల్పన,తదితర అంశాలతో పాటు పంచాయ తి, వ్యవసాయ, ఐబో, హౌసింగ్, లేబర్, పి డబ్ల్యు డి, డి ఆర్ డి ఓ, మున్సిపల్, రెవెన్యూ, బి సి డి ఓ, మైన్స్, డి ఎస్ సి ఒతదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదు లను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి లో 42 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారా నికే ప్రజావాణి కార్యక్రమమని , అర్జి దారుల సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు .

# చైనా మాంజాతో జర భద్రం..

అందోలు, జనవరి05, (ప్రజాజ్యోతి): స్థానికులు, బంధువులు కథనం ప్రకారం మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఇబ్రహీంబాద్ కు చెందిన ఈరగొల్ల స్వప్నకు ముగ్గురు సంతానం. ఒక బాలుడు ఇద్దరు అమ్మాయిలు. భర్త చనిపోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న స్వప్న ఆరోగ్యం బాలేక తన పిల్లలను దాకూర్ గ్రామంలో ఉన్న అక్క దగ్గర దింపి వైద్యం కోసం సంగారెడ్డి ఆసుపత్రిలో చేరింది. కాగా సోమవారం మధ్యాహ్నం సమయంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద స్వప్న కుమారుడు అరవింద్ పతంగి ఎగరవేస్తుండగా కరెంటు వైర్ లపై పడింది. పతంగిని లాగుతుండగా ఒకసారిగా షాక్ తగిలి ఒళ్లంతా కాలిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అక్కడే ఉన్న వారు వెంటనే స్పందించి సమీప జోగిపేట ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స నిర్వహించి, మెరుగైన చికిత్స కోసం ఉస్మానియాకు తరలించారు. దారం ఆధారంగా సుమారు తొమ్మిది మీటర్ల దూరంలో ఉన్న బాలుడికి షాక్ రావడం ఏమిటని గ్రామంలో అంతా చర్చించుకుంటున్నారు. పతంగి ఎగరేస్తున్న బాలుడికి తగిలిన షాక్ తో గ్రామంలోని పిల్లల విషయంలో తల్లిదండ్రులకు అభద్రత భావం ఏర్పడింది.

**తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి:**

**జోగిపేట ఎస్సై పాండు**

పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని జోగిపేట ఎస్సై పాండు సూచించారు. మీ పిల్లలు మనల్ని విడిచి బయట ఆడుతున్నారంటే ఓ కంట వారిని కనిపెట్టుకొని ఉండాలని అన్నారు. చైనా మంజ విషయంలో తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. చైనా మాంజా ఉపయోగించడం ద్వారా మనుషులతో పాటు జంతువులకు, పక్షలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఒక్కోసారి ప్రాణాల మీద కూడా వస్తుందని వాపోయారు. చైనా మాంజా ను ద సింథటిక్ దారాలతో సీసాన్ని కలిపి తయారుచేస్తారు. కాబట్టి ఈ దారం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు. చైనా మాంజా వాడడం ద్వారా జరిగే నష్టాలను తమ పిల్లలకు తోటి వారికి తెలియజెప్పి చైనా మంచి వాడకానికి పిల్లలను దూరంగా ఉంచాలని జోగిపేట ఎస్సై పాండు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# మల్లన్న స్వామి కృప కటాక్షలు ఆశీస్సులు మెదక్ ప్రజలపై ఎల్లపుడు ఉండాలి.

## మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ. మల్లికార్జున్ గౌడ్

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 05: జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని నవాపేట్ లో మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం కన్నులపండు గగా జరిగింది. ఈసందర్భంగా మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి సత్కరించా రు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుభిక్షంగా సిరి సంపదలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎల్లప్ప స్థానిక నాయకులు తుమ్మల లక్ష్మనారాయణ, నంగి పవన్, తలారి సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి తహసిల్దార్ శ్రీనివాస చారి





కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 05 : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిందని తహసిల్దార్ శ్రీనివాసచారి స్పష్టం చేశారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణి క నిర్వహించగా మండల పరిధిలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన రైతులు , ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు సమర్పించారు. ప్రజావాణిలో స్వీకరించిన పిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తహసిల్దార్ శ్రీనివాసచారి తెలిపారు. వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా, ఉప తహసీల్దార్ నాగవర్ధన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మల్లన్న ఆశీస్సులతో మెదక్ పట్టణం అభివృద్ధి చేద్దాం

## నవాబ్ పేట మల్లన్న కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రోహిత్ రావు

## - ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 05 : మల్లికార్జున స్వామి ఆశీస్సులతో మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రమైన మెదక్ నవాబ్ పేట సోమవారం జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావును ఆలయ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవాబ్ పేట గొల్ల కురుమ సంఘ సభ్యులు, కాలనీవాసులతో కలిసి జాతరలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఆయన అన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముత్యం గౌడ్, నవాబ్ పేట గొల్ల కురుమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# ఈ ఎంపీడీఓ మాకొద్దు

## ఇంచార్జి ఎంపీడీఓ మార్చలని వినతిపత్రాన్ని అందజేసిన సర్పంచ్ పర్వీన్ సుల్తానా

ప్రజా జ్యోతి రేగోడ్ (5 జనవరి 2026 )మండలకేంద్రంలోని రైతు వేదికగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను వినతి పత్రాన్ని అందజేసిన రేగోడ్ సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటుమియా మా మండలానికి నియమించిన రెగ్యులర్ ఎంపీడీవో రియాజుద్దీన్ టెక్మాల్ మండలంలో ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. టేక్మాల్ మండలానికి నియమించిన రెగ్యులర్ అధికారిని సీతారవమ్మా రేగోడ్ మండలానికి ఎంపీడీవో అధికారినిగా డిప్యూటేషన్ పై విధులు నిర్వర్తిస్తున్నారు. పక్కపక్క మండలాలకి ఎంపీడీవో అధికారులుగా నియమించినప్పటికీ ఇరువురు డిప్యూటేషన్ పై విధులు నిర్వర్తిస్తున్నారు. కావున మా మండలానికి నియమించి టేక్మాల్ మండల విధులు నిర్వర్తిస్తున్న మా మండల రెగ్యులర్ ఎంపీడీవో నీ మా మండలానికి యాదవిదిగా నియమించాలని కోరారు. అలాగే



బస్టాండ్ ప్రధాన రహదారులకు ఇరు ప్రక్కల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన గేటు నుండి హాస్పిటల్ ముందుగా, బస్టాండ్ నుండి బసవేశ్వర్ చౌరస్తా వరకు మురికి కాలువలకు సుమారు వంద మీటర్లకు పైగా రోడ్డుకు ఇరు ప్రక్కల మురికి కాలువల అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు.

# రోడ్డు కూడా కబ్జా చేస్తున్న వైన్ షాప్

## కస్టమర్లకు కావలసిన బ్రాండ్లు అమ్మడం లేదు,

## పర్మిట్ రూంలో సిట్టింగ్లు,,,,,,,

## మండలమంతా బెల్టు షాపులకు సప్లై,,,,,,

## నిబంధనలకు నీళ్లు వదులుతున్న పేట వైన్స్ యజమానులు,

## చర్యలు తీసుకోవాలని అంటున్న వినియోగదారులు,,

ప్రజా జ్యోతి రామాయంపేట జనవరి 5 రామాయంపేట పట్టణంలో గుత్తాధిపత్యం తో వైన్ షాపుల యాజమాన్యం కొనసాగిస్తున్నది కామారెడ్డి రోడ్డు లోని వైన్ షాప్ యాజమాన్యం రోడ్డు వరకు కబ్జా చేసి రేకుల గోడను నిర్మించింది. రోడ్డు పక్కనే నిల్చున్న వ్యక్తులకు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని ప్రజలంటున్నారు. ఏకంగా వైన్ షాప్ నుండి రోడ్డు వరకు రేకుల గోడను నిర్మించడం ఆశ్చర్యానికి గురి




చేస్తున్నది. వైన్ షాప్ పేరు బోర్డు రోడ్డుకు గజం దూరంలో నిర్మించడం వైన్ షాప్ యజమాన్యం నియమ నిబంధన నిర్లక్ష్యనికి అద్దం పడుతున్నదని ప్రజలు అంటున్నారు. నూతనంగా ఏర్పాటు అయిన వైన్ షాప్ల లో కస్టమర్లకు కావాల్సిన పాత బ్రాండ్లు దొరకకపోవడం విచారకరమని కస్టమర్లు అంటున్నారు. నూతన యజమానం తమకు అవసరమైన బ్రాండెడ్ మాత్రమే అమ్ముతున్నారని ఆరోపిస్తున్నారు. పర్మిట్ రూముల్లో నిలబడి తాగి వెళ్ళవలసిన కస్టమర్లకు సిట్టింగ్ ఏర్పాటు చేయడం కూడా నియమ నిబంధనలకు వ్యతిరేకమని ప్రజలంటున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని గ్రామాల్లో కూడా మద్యం పారిస్తున్నారు. నియమ నిబంధనలకు వైన్ షాప్ గుత్తాధిపత్యం యజమానులు నీళ్లు వదులుతున్నారని అధికారులు ఇప్పటికైనా రోడ్డు వరకు కబ్జా ఉన్న రేకుల షెడ్డు తొలగించి పట్టణ పరిధి నిబంధన ప్రకారం 50 మీటర్ల దూరంలో ఉండవలసిన నిర్మాణం రోడ్డు వరకు చేయడం వారి నిర్లక్ష్యనికి నిదర్శనం అని అధికారులు చర్యలు తీసుకోవాలని గట్టిగా కోరుతున్నారు.



## దొంతి గ్రామపంచాయతీ పరిధిలో సమస్యలు పరిష్కరించాలి

**వార్డు సభ్యురాలు బుద్దుల మమత బిక్షపతి వినతి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 05:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన దొంతి గ్రామపంచాయతీ పరిధిలో నెలకొని ఉన్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదే గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు బుద్దుల మమత బిక్షపతి కోరారు.సోమవారం దొంతి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించగా, సర్పంచి మౌనికతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శికి ఆమె వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,మాసానికి గుంట సమీపంలోని ట్యాంక్ నుండి నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేసి,పుల్లంగారి పెంటయ్య ఇంటి వద్ద పైప్‌లైన్ కలిపి గ్రామానికి తగిన త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.అలాగే దొంతి గ్రామపంచాయతీ పరిధిలోని సీసీ రోడ్ల మరమ్మత్తు పనులను త్వరితగతిన చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహకారం తప్పకుండా ఉంటుందని వార్డు సభ్యురాలు బుద్దుల మమత బిక్షపతి హామీ ఇచ్చారు.

## డ్రగ్స్ మద్యం బాటిల్ లో పట్టివేత..



జహీరాబాద్, జనవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ )సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎక్సైజ్ పరిధిలోని చిరాగ్‌పల్లి ప్రాంతంలో ఎక్సైజ్ టీమ్‌లు చేపట్టిన తనిఖీల్లో మద్యం నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లు, ఎండీఎంఏ డ్రగ్స్ పట్టుబడ్డాయి. నమోదు చేసిన మూడు కేసుల్లో 0.42 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, మరో రెండు కేసుల్లో 13.8 లీటర్ల ఎన్‌డీపీఎల్, 8.8 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ తెలిపారు. ఈ కేసుల్లో కే.అనురుధ్ రెడ్డి, ఐ జగదీష్ వర్మ, ఎస్.రమేష్ లను అరెస్టు చేసి జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో పాల్గోన్నారు. ఈ తనిఖీల్లో సంగారెడ్డి డీటీఎఫ్, జహీరాబాద్ టీమ్‌ల పాల్గొన్నాయి.

# బేటి బచావో బేటి పడావోతో బాలికలకు బంగారు భవిష్యత్

**జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య**
**విద్యా క్రీడా రంగాల్లో ప్రతిభ**
**చూపిన బాలికలకు అవార్డులు**
**అందజేసిన జిల్లా కలెక్టర్లు**




సంగారెడ్డి, జనవరి 05 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- బేటి బచావో బేటి పడావో కార్యక్రమంతో బాలికల బంగారు భవిష్యత్ కు పునాది పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.

జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ, జిల్లా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో విద్యా మరియు క్రీడా రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య కిట్లు, అవార్డు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,"బాలికలు అన్ని రంగాలలోనూ ముందంజలో నిలుస్తూ జిల్లాకు గర్వకారణంగా మారుతున్నారని, ప్రభుత్వం బాలికల సాధికారతకు అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉద్బోధించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా బాలికలు రాణిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆమెఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక బ్యాగ్, ట్రాక్ సూట్, వాటర్ బాటిల్, మోటివేషనల్ పుస్తకం, టీ-షర్ట్‌తో పాటు అవార్డు సర్టిఫికెట్‌ను అందజేశారు.

జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి అవార్డులు అందుకున్న విద్యార్థులు: ఎం. రంజన్ కుమారి, భావన, మాల్విక, అశ్విని, ఋత్విక రెడ్డి, వైష్ణవి, ఎం. శైలజ, పి. గౌతమి, భూమిక, ప్రవళిక.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు , సబ్ కలెక్టర్ ఉమా హారతి,జిల్లా సంక్షమ అధికారి _. లలిత కుమారి, జిల్లా సమన్వయకర్త పల్లవి, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై శ్రీకారం చుట్టిన సర్పంచ్ శ్రీనివాస్ రావ్

**ఎస్సి హాస్టల్ విద్యార్థుల**
**వాష్‌రూమ్ సమస్యకు శ్రీకారం**
**సిర్గాపూర్ నుండి చాప్ట వెళ్లే**
**దారికి మోకాళ్ళ లోతు**
**గుంతలను పూడ్చి వేత**



సిర్గాపూర్ జనవరి 05(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఎస్సి హస్టల్‌లో విద్యార్థుల వాష్‌రూమ్ సమస్యకు పరిష్కారం. విద్యార్థులను దృష్టిలో ఉంచుకోని వారు ఎన్నాళ్ళ నుండి పడుతున్న ఇబ్బంది చూడలేక వారి సమస్యలు తీర్చడానికే పాడైపోయి ఉపయోగానికి అనర్హంగా మారిన వాష్ రూమ్‌లను పూర్తిగా తొలగించి, నూతనంగా నిర్మాణ పనులు ప్రారంభించారు. అలాగే గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల వారు సిర్గాపూర్ నుండి చాప్ట మీదుగా నారాయణఖేడ్ వెళ్లి వస్తుంటారు, సిర్గాపూర్ నుండి చాప్ట మధ్యలో రోడ్డు దెబ్బతిన మోకాలు లోతు గుంతలతో వాహన దారులకు, రైతులకు, తండా వాసులకు అబ్బింది కరంగా మారిన గుంతలను పూడ్చివేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్శ్రీనివాస్ రావ్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి సహకారంతో విద్యార్థుల ఆరోగ్యం, పరిశు భ్రత దృష్ట్యా ఈ సమస్యను ప్రాధాన్యత, ప్రత్యేక చొరవ తీసుకుని పనులు నాణ్యతతో, వేగంగా పూర్తయ్యేలా చూస్తానని అన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి -ఎస్సై పోచయ్య




ప్రజా జ్యోతి రేగోడ్ (05 జనవరి2026) ద్విచక్రవాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని రేగోడు ఎస్సై పోచయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్ఐ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రేగోడు లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ పోచయ్య మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.వాహనానికి సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు.రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఎడమ చేతి వైపు రోడ్డు డివైడర్ ఉన్న ప్రాంతం నుంచే పాదాచారులు నడవాలని ముందు వెనుక చూసుకొని క్రాసింగ్ ఉన్న చోట రోడ్డును దాటాలని సూచించారు. చదువుకునే వయస్సులో విద్యార్థులు వాహనాలను నడపవద్దని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.



## సాంకేతిక పద్ధతులపై రైతులకు అవగాహన

నర్సాపూర్, జనవరి 05 (ప్రజాజ్యోతి) వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులు, సాంకేతిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నర్సాపూర్ మండలంతో పాటు డివిజన్ పరిధిలోని వివిధ మండలాల రైతులకు సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరుగుతున్న ఃఉద్యాన్ ఉత్సవ్ః సందర్శన భాగ్యాన్ని కల్పించారు.. ఈ సందర్శనలో భాగంగా రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు సాగులో మెళకువలు, నూతన సాంకేతిక పద్ధతులపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే మార్గాలను వివరించారు. అధిక దిగుబడినిచ్చే వివిధ రకాల వంగడాల ప్రదర్శన,రసాయనాలు లేని సేంద్రీయ పదార్థాలు, వర్మీ కంపోస్ట్ తయారీ విధానాలను రైతులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపిక, వ్యవసాయ విస్తరణ అధికారులు తేజస్విని, లక్ష్మి, మోహన్, రవివర్మలతో పాటు నర్సాపూర్, శివ్వంపేట, తూప్రాన్ మరియు మనోహరాబాద్ మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఎంగేజ్మెంట్ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ళ చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ జనవరి 5 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం చౌకన్ పల్లి గ్రామం చెందిన జలిల్ కుమారుడు మరియు రజాక్ మరియు ఫయాజ్ కూతురి ఎంగేజ్మెంట్ వేడుక చౌకన్ పల్లి గ్రామంలోఘనశీగ నిర్వహించారు.ఈ కార్యమానికి ముఖ్య అతిధిగ ఎమ్మెల్యే సోదరుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ళ చంద్రశేఖర్ రెడ్డిపాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కి జాలిల్ శాలువాతో ఘనశీగ సన్మానించారు. . ఈ కార్యక్రమం లో వైద్యనాథ్ పాటిల్, విజయ్, శ్రీనివాస్ రెడ్డి, మైపతి, మనోజ్ పటేల్, ముజార్,రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణ ప్రాణానికి రక్షణ

### హెల్మెట్ ధరించండి సురక్షతంగా గమ్యం చేరండి

### రవాణా శాఖ అధికారి వెంకటయ్య



జహీరాబాద్, జనవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ )పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల 65 నెంబర్ జాతీయ రహదారి పక్కనే ఉన్న కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసం సందర్భంగా సంగారెడ్డి జిల్లా రవాణా శాఖ కమిషనర్ వెంకట్ రమణ. ఆదేశాల మేరకు జహీరాబాద్ యూనిట్ రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం రవాణా అధికారి వెంకటయ్య సూచనల మేరకు వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్నెస్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రవాణా అధికారి మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించండి, సురక్షతంగా గమ్యం చేరండి రహదారి భద్రతా నిబంధనలు పాటించి హీరో అవ్వండి అని సూచించారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు భద్రతా నియమా లను తప్పనిసరిగా పాటించాలి.అధికారులు వివరించారు. కారు నడిపేటప్పుడు కార్లు కూర్చున్న వాళ్ళందరూ సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని వారన్నారు. సెక్షన్ 129 (మోటారు వాహన చట్టం) ప్రకారం మోటారు సైకిల్ నడిపే ప్రతి వ్యక్తికిహెల్మెట్. దరించడం తప్పనిసరనీ,హెల్మెట్ లేకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటారన్నారు. హెల్మెట్ స్ట్రాప్ సరిగ్గా పెట్టుకోవాలని, ఐస్.ఐ.స్టాండర్డ్ ఉన్న హెల్మెట్ మాత్రమే వాడాలని తెలిపారు. తక్కువ నాణ్యతా హెల్మెట్ వాడితే ప్రమాదా ల్లో గాయాల తీవ్రత ఎక్కువవుతుందని సూచించారు. గణాంకాల ప్రకారం, ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదాల్లో 24% వరకు ప్రాణనష్టం హెల్మెట్ లేకపోవడం వల్ల జరుగు తుందని, హెల్మెట్ ధరించినట్లయితే ప్రాణాలు రక్షించుకోవచ్చని ఆయన వివరించారు. అదేవిధంగా, మోటార్ వాహన చట్టం రూల్ 138(ఎఫ్) ప్రకారం, ప్రతి డీలర్ ద్విచక్ర వాహనం అమ్మేటప్పుడు హెల్మెట్ కూడా తప్పనిసరిగా అమ్మాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో వాహనదారులు,ముఖ్యంగా యువత, భద్రతా పరిరక్షణలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించేటట్లు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రవంతి రెడ్డి. పోలీస్ కానిస్టేబుల్ చంద్రయ్య. హోంగార్డ్ రాము నాయక్. పరిసర ప్రాంతాల ప్రజలు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో యువతకు అవకాశం ఇవ్వండి



జహీరాబాద్, జనవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ )టిపిసిసి ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని తన నివసరంలో కలిసి శాలువాతో సన్మానం చేసిన డా: కోట ధన్ రాజ్ గౌడ్ సామాజికవేత్త బీసీ ఉద్యమ నేత మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో మా ప్రాంతం నుండి బీసీ యువకుడినైన నాకు జడ్పిటీసిగా అవకాశం కల్పిస్తే అంతఃకరణ శుద్ధితో ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ హక్కుల కొరకు కృషి చేస్తానని డాక్టర్ ధన్ రాజ్ గౌడ్ అన్నారు. మాలాంటి యువతను రాజకీయం గా ప్రోత్సహించాలని మహేష్ కుమార్ గౌడ్ ని వారు అభ్యర్థించారు. పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అందరికీ సమానత్వం ఉంటుంది యువతకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇవ్వడం జరిగిందని డా:ధన్ రాజ్ గౌడ్ అన్నారు.

అనంతరం మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేసిన ధన్ రాజ్ గౌడ్.

## కౌడిపల్లిలో పిఎసిఎస్, డిసిఎంఎస్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి

### వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పుణ్యవతి



కౌడిపల్లి, జనవరి 4 (ప్రజా జ్యోతి):కౌడిపల్లి మండలంలో రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందా అనే అంశాన్ని పరిశీలించేందుకు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పుణ్యవతి సోమవారం పిఎసిఎస్, డిసిఎంఎస్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో నిల్వ ఉన్న యూరియా సహా ఇతర రసాయన ఎరువుల నిల్వలను సవివరంగా పరిశీలించారు.అలాగే ఎరువుల కొనుగోలుఉవిక్రయాలకు సంబంధించిన రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, రైతుల వివరాల నమోదు పద్ధతిని ఆమె పరిశీలించారు. ఎక్కడైనా అవకతవకలు చోటుచేసుకోకుండా అధికారులు, డీలర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల సమయంలో అక్కడికి వచ్చిన రైతులతో ఆమె నేరుగా మాట్లాడి, ప్రస్తుతం మండలంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సాగు అవసరాలకు తగినంత యూరియా అందుబాటులో ఉందని, అవసరమైన మేరకు రైతులకు ఎరువులు సరఫరా చేయనున్నట్లు స్పష్టం చేశారు.యూరియా కొనుగోలు సమయంలో రైతులు తప్పనిసరిగా పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డులను వెంట తీసుకురావాలని సూచించారు. భూమి విస్తీర్ణానికి అనుగుణంగానే యూరియా విక్రయాలు జరగాలని, డీలర్లు రైతుల పేరు, భూమి వివరాలు, విక్రయించిన యూరియా పరిమాణం వంటి అంశాలను రిజిస్టర్లలో కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.యూరియా పంపిణీలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించాలనే ఉద్దేశంతోనే ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు.




## హెల్త్ క్యాంపు విజయవంతం సర్పంచ్ దయాకర్ గౌడ్

### విజన్ ఎన్జీవో, సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ సహకారంతో క్యాంపు

కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 05: ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా హెల్త్ క్యాంపు నిర్వాహంచినట్టు సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం పోతంశెట్టిపల్లి గ్రామంలో విజన్ ఎన్జీవో మరియు సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ సహకారంతో గ్రామ పంచాయతీలో హెల్త్ క్యాంపు నిర్వహించగా మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్స్ మరియు స్టాఫ్ నర్స్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఉచిత ఓపీ మరియు మెడిసిన్ కూడా ఉచితంగా పంపిణి చేశారు.చికిత్స చేసిన రోగులను అనారోగ్య సమస్యలను గుర్తించి మెరుగైన చికిత్స కోసం మంగళవారం మల్లారెడ్డి హాస్పిటల్ కు బస్సులో తీసుకువెళ్లి టెస్ట్ లు చేయించి వారికి అవసరమైన మందులు పంపిణి చేస్తామని హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. హెల్త్ క్యాంప్ కు గ్రామ ప్రజలందరూ అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి సద్వినియోగం చేసుకున్నారు. హెల్త్ క్యాంపుకు సహకరించిన విజన్ ఎన్జీవో మరియు సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ యజమాన్యం కు పోతంశెట్టిపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు నాని ,వార్డు సభ్యులు, గ్రామ సెక్రటరీ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శివ్వంపేట బస్టాండ్‌లో అవగాహన కార్యక్రమం



శివ్వంపేట ప్రజా జ్యోతి జనవరి 05: మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు శివ్వంపేట మండల కేంద్రంలోని బస్టాండ్‌లో శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు,బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మధుకర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం,అధిక వేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి కారణాలుగా జరుగుతున్నాయని తెలిపారు.వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనాల్లో సీటుబెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు.

అదేవిధంగా లైసెన్స్,వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని,ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,చిన్న జాగ్రత్తలు ప్రాణాలను కాపాడతాయని అన్నారు.

ఈ అవగాహన కార్యక్రమంలో శివ్వంపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై సూచనలు,సందేశాలు అందించారు.

# 'తెలంగాణ రైతు రక్షణ సమితిః క్యాలెండర్ ఆవిష్కరణ



మెదక్, జనవరి 05 (ప్రజాజ్యోతి) జిల్లాలోని రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ చేతుల మీదుగా 'తెలంగాణ రైతు రక్షణ సమితి'–2026 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి జిల్లా అధ్యక్షులు అంతం గారి వెంకటేశం, గౌరవ అధ్యక్షులు వైశ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అకాల వర్షాల కారణంగా జిల్లాలో ధాన్యం తడిసి రంగుమారిందని, రైతులు నష్టపోకుండా ఉండేందుకు నిబంధనలు సడలించి రంగుమారిన వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులకు విన్నవించారు.

### ఫసల్ బీమాలో మార్పులు కావాలి

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రాష్ట్ర ప్రభుత్వ రైతు బీమాను అంతర్భాగం చేసి, రైతులకు మరింత మేలు చేకూర్చాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతుకు బీమా వర్తించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ సమితి పోరాడుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సురక్ష అభియాన్ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు జనవరి5 నుండి 9 వరకు



సంగారెడ్డి, జనవరి 05 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రోడ్ సురక్ష అభియాన్ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని జనవరి 5 నుంచి 9 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య తెలిపారు. ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం సంగారెడ్డిలోని పయనీర్స్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ, రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని, ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా




క్రాసింగ్‌లు, రోడ్డు గుర్తులను పాటించడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు వివరించారు. వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం అత్యంత ప్రమాదకరమని, అతివేగం ప్రాణాంతకమని హెచ్చరించారు.

ఈ అవగాహన శిబిరంలో జిల్లా రవాణా అధికారి అరుణ, సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్, ప్రొబేషనరీ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొని రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించి, వారు తమ కుటుంబ సభ్యులకు, సమాజానికి రోడ్డు భద్రతా సందేశాన్ని విస్తృతంగా చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పయనీర్స్ పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్ల ఐదుగురు అరెస్ట్

### రూ.26,183 నగదు స్వాధీనం

### జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 05: జిల్లా పరిధిలో ని పాపన్నపేట మండలం లింగాయపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఆదేశాల మేరకు సోమవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తన పోలీస్ సిబ్బంది కలిసి జూదంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది. దాదిగారి కృష్ణగౌడ్, పుట్టి బాగయ్య, వగ్గు యాదయ్య, మెగావత్ కిషన్, నీరుడి లక్ష్మణ్. అదేవిధంగా పేకాటలో పాల్గొని పరారైన వ్యక్తులు గుండమ్మ సాయిలు,పుట్టి బండాల సత్యనారాయ ణ,బెస్త వెంకటేశం,బుద్ధి సాయమ్మ,కర్రె సాయమ్మ సాయిలు,కోలా ధన్సింగ్. జూదం ఆడుతున్న ప్రదేశం నుండి మొత్తం రూ. 26,183/- నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి పై చట్టపరమై న చర్యలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. పరారైన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. కష్టపడనిదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# మున్సిపాలిటీలో తప్పులతడక ఓటర్ల జాబితా

## ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తాం కమిషనర్ శ్రీనివాసరెడ్డి





### మున్సిపల్ అధికారులను ప్రశ్నించిన నాయకులు.

**మెదక్ లో**

**32 వార్డులు 37016 ఓటర్లు**

**పురుషులు..... 17580**

**మహిళలు....... 19435**

**ఇతరులు......... 01**

**64........ పోలింగ్ స్టేషన్లు**

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 05: జిల్లా కేంద్ర మైన మెదక్ మున్సిపాలిటీలో ఓటర్ల జాబితాలో ఒకటి రెండు ?పొరపాట్లు ఉంటే సవరించ వచ్చునేమో గాని, ఓటర్ల జాబితా ఆసాంతం, మొత్తమే తప్పులతడకగా ఉంటే ఏమి చేస్తామని బి ఆర్ పార్టీ పట్టణ అధ్యక్షులు మామిళ్ళ ఆంజనేయులు, సిపిఐ ప్రతినిధి రాజిరెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ లు ఆరోపించారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన అఖిల పక్ష ప్రతినిధులతో సమావేశ మాయ్యారు. మున్సిపల్ అధికారులు సవరణల కోసం విడుదల చేసిన స్థానిక ఓటర్ల జాబితాలను పరిశీలించిన వారు జాబితాలో అన్నీ తప్పులే ఉన్నాయని అన్ని వార్డుల్లో ఒక్క జాబితా కూడా లోప భూయిష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ?తప్పుల తడకల ఓటర్ల జాబితాలతో మంచి ప్రజా ప్రతినిధులు ఎలా ఎన్నికవుతారని ప్రశ్నించారు. సవరణ చేయడానికి ఓటర్ జాబితాలో ఓటర్ల ఫోటోలు ఉంటే కనీసం గుర్తించే అవకాశం అయినా ఉండేదని అభిప్రాయపడ్డారు.

ఒక వార్డులోని ఓటర్లను మరొక వార్డులో చేర్చడం, వందల ఓట్లను ఇంకో వార్డులో చేర్చడం వల్ల ఒకరికి ఓటేసి మరోకరి పరిపాలన అనుభవించడం ఎలా కుదురుతుందని ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యంలో కీలకమైన, కేంద్రీకమైనవారు ఓటర్లేలేనని, అలాగే ముఖ్యమైనది ఓటర్ల జాబితానే అని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు అభ్యంతరాలపై తక్షణమే స్పందించి ఓటర్ జాబితాను సరైన పద్ధతిలో సవరించాలని కమిషనర్ ను కోరారు.

కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ప్రతి అభ్యంతరం స్వీకరించి త్వరలో నే సమాధానం అందిస్తామని తెలిపారు. 2020 డిలీమిటేషన్ ప్రకారం ఓటర్ జాబితా ఉంటుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 37016 ఓటర్లు ఉండగా పురుషులు 17580, మహిళలు 19435, ఇతరులు 1,ఉన్నాయాన్నారు. 32 వార్డులలో 64 పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయగా అభ్యంతరాలపై సమాధానం ఇస్తూ 10 తేదీన ఓటర్ జాబితాను ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం వెల్లడించనున్నట్లు కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మామిళ్ల ఆంజనేయులు (టిఆర్ఎస్) మందల గంగాధర్ (కాంగ్రెస్) రాజిరెడ్డి (సిపిఐ) నాయిని ప్రసాద్,గడ్డం కాశీనాథ్ (బిజెపి) ల ప్రతినిధులు పక్షన పాల్గొనగా టీపీవో భూపతి సిబ్బంది ఉన్నారు.

# పరిశ్రమల అభివృద్ధికి భూసేకరణ కీలకం

### రైతుల పరిహార వార్డుల్లో ఆలస్యం వద్దు

### పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి , జనవరి 5, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి భూసేకరణ అత్యంత కీలకమని, భూసేకరణకు భూములు ఇచ్చిన రైతులకు చెల్లించాల్సిన పరిహార అవార్డుల్లో ఎలాంటి ఆలస్యం జరగకూడదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిమ్జ్, రెవెన్యూ, టీజీఐఐసీ అధికారులతో భూసేకరణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టీజీఐఐసీ ప్రాజెక్టులకు మొత్తం 12,635 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 6,500 ఎకరాల భూసేకరణ పూర్తయినట్లు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, చట్టబద్ధ ప్రయోజనాలతో కూడిన పరిహార అవార్డులు రైతులకు ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో చెల్లించాలని అధికారులను ఆదేశించారు. నిమ్జ్ ఫేజ్ఉ× పరిధిలో మిగిలి ఉన్న భూముల స్వాధీనాన్ని వేగవంతం చేసి, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు వెంటనే అప్పగించాలని సూచించారు. ఫేజ్ఉ×లో బర్దిపూర్, యెల్గోయి గ్రామాల రైతులకు తక్షణ ప్రయోజనం కలిగేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు . ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి విశాలాక్ష, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్ సంగారెడ్డి, జహీరాబాద్ ఆర్డీఓ లు రాజేందర్, దేవుజా తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగూర్ డ్యాం మరమ్మత్తుల నేపథ్యంలో ముందస్తు చర్యలపై కలెక్టర్ సమీక్ష

**సంగారెడ్డి, జనవరి 05 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సింగూర్ డ్యాం మరమ్మత్తుల నేపథ్యంలో ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

సింగూర్ డ్యాం మరమ్మత్తులలో భాగంగా సింగూర్ జలాశయం నుండి నీటిని 517.5 లెవెల్ వరకు ఖాళీ చేయనున్న నేపథ్యంలో ఏర్పడే పరిణామాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, తాగునీటిపై ప్రభావం చూపే గ్రామాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీటిని వదలడంతో ప్రభావితమయ్యే ఇంటెక్ వెల్స్ వివరాలు, బల్క్ నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గాలు, సింగూర్ కింద ఉన్న ఆయకట్టు ప్రాంతాలు, ఆయా ప్రాంతాల రైతులకు ముందస్తు సమాచారం అందించే అంశాలపై సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ నీటిపారుదల, మిషన్ భగీరథ, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల అధికారులతో




సమావేశం నిర్వహించి సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఎస్.ఈ. రఘునాథ్ రావు మాట్లాడుతూ, సింగూర్ జలాశయం నుండి 517.5 లెవెల్ వరకు సుమారు 40 రోజులపాటు దశలవారీగా (ఫేస్డ్ మేనర్) పవర్ హౌస్ ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. అయినప్పటికీ జలాశయంలో 8.17 టీఎంసీల నీటి నిల్వ మిగులుతుందని, అందులో సుమారు 8 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించవచ్చని కలెక్టర్‌కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సింగూర్ నీటిని 517.5 లెవెల్ వరకు ఖాళీ చేయనున్న నేపథ్యంలో మిగిలిన 8.17 టీఎంసీల నీటిని, ఎగ్జిస్టింగ్ సోర్స్‌ల ద్వారా ప్రజలకు తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.డ్యాం మరమ్మత్తుల సమయంలో ఆయా గ్రామాల రైతులకు ముందస్తు సమాచారం తప్పనిసరిగా అందించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్, ఈఈ లు, నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారులు పాల్గొన్నారు.





# సర్పంచులకు అండగా ఉంటాం

**పార్టీలకతీతంగా అభివృద్ధి చేయాలి**

**జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డికి ఘన సన్మానం**

**రాజకీయాలకు తావులేదు**

**సమానత్వమే గురు తర భాద్యత**

**గత ప్రభుత్వం సర్పంచులకు అన్యాయం చేసింది**

**రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శంకర్ యాదవ్ వెల్లడి**

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) జనవరి 05 : నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ అండగా ఉంటామని రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శంకర్ యాదవ్ స్పష్టం చేశారు సోమవారం నాడు నూతనంగా ఎన్నికైన జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డిని జిల్లా కేంద్రంలో వెంకటేశ్వర గార్డెన్లో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నేతృత్వంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శంకర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామాలను సర్పంచులు అభివృద్ధి చేయాలని ప్రభుత్వ పరంగా నిధులు అందించేందుకు తమకు అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ఐదేళ్లపాటు వెన్నంటే ఉండి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. జిల్లా ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన ఆవుల గోపాల్ రెడ్డి రాజకీయంగా ఎంపీపీ సొసైటీ చైర్మన్ తో పాటు అనేక రంగాలలో ప్రజలతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి కాబట్టి కాబట్టి గ్రామాలలోని సమస్యలు ఏవైనా ఉన్నా మీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ద్వారా జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షునికి వివరిస్తే తనతో పాటు రాష్ట్ర కమిటీని తీసుకొని సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు తీస్కుల్లి పరిష్కరించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హాయంలో ప్రవేశపెట్టినటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిరుపేదల కడుపు నింపడానికి ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరును తీసేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని పార్టీ పరంగా ఉద్యమిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో సర్పంచులకు చేసిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ ప్రస్తుత ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామానికి 5 లక్షలు మేజర్ గ్రామపంచాయతీలకు 10 లక్షలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, తదితర సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.